క్లుప్తంగా

పనులు త్వరగా పూర్తిచేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని అన్ని గ్రామాల్లో క్రీడాప్రాంగణాల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లింగం నాయక్ సూచించారు. మండలంలోని న్యాల్‌కల్‌లో శనివారం ఆయన క్రీడా ప్రాంగణంతోపాటు మన ఊరు – మన బడి పనుల్లో భాగంగా పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని ఆదేశించారు. పనులకు సంబంధించి బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సర్పంచ్ గంగాప్రసాద్, ఏపీఓ సునీత ఉన్నారు.

త్వరలో టీడీపీ బహిరంగ సభ

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నిజామాబాద్ జిల్లాలో త్వరలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షులు దేగాం యాదాగౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జిల్లా నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే బహిరంగ సభ నిర్వహించడానికి తేదీని ప్రకటిస్తారని పేర్కొన్నారు. సమీక్షలో టీడీపీ నేతలు చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు, రామ్మోహన్, రెంజర్ల సురేశ్, వినోద్ కుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నట్లు వివరించారు.

అలరించిన ఫ్రెషర్స్ పార్టీ



నిజామాబాద్ అర్బన్: నగరంలోని రాజీవ్ గాంధీఆడిటోరియంలో శనివారం నిర్వహించిన ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ ఎంతగానో అలరించింది. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రఘురాజ్ పాల్గొని, మాట్లాడారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య చాలా ముఖ్య దశ అని పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మారయ్యగౌడ్ మాట్లాడుతూ.. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడమే తమ విద్యా సంస్థల లక్ష్యం అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కరస్పాండెంట్ హరిత, ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

గాంధీనగర్ పాఠశాల తనిఖీ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గాంధీనగర్ తండా పాఠశాలను శనివారం జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ నాయక్ తనిఖీ చేశారు. పాఠశాలలో మన ఊరు మన బడి కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. రూరల్ ఎంపీడీవో మల్లేష్, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..



జక్రాన్‌పల్లి: మండలంలోని బాలానగర్ గ్రామానికి పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ వీజీగౌడ్ అందజేశారు. కేశ్‌పల్లి సర్పంచ్ మైదం మహేశ్వర్, నాయకులు కుంచాల రాజు, కొమిరె రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ రాచకొండ దేవాగౌడ్ శనివారం ప్రారంభించారు. ఎంపీటీసీ గంగారాం, ఉపసర్పంచ్ రవీందర్, హోన్నాజీపేట్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, వార్డు సభ్యులు నర్సారెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తో అన్ని వర్గాలకు అన్యాయమే

- కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లాలి
- బీజేపీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పాలక్ బండ కార్తీకరెడ్డి
- నగరంలో నియోజకవర్గ బూత్ సమ్మేళనం



నగరంలో మాట్లాడుతున్న అర్బన్ నియోజకవర్గ పాలక్ బండ కార్తీకరెడ్డి

సుభాష్‌నగర్: బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని, అర్బన్ నియోజకవర్గ పాలక్ బండ కార్తీకరెడ్డి, ప్రభారీ ధీరజ్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య విమర్శించారు. నగరశివారులోని శ్రీరామగార్డెన్‌లో శనివారం అర్బన్ పోలింగ్ బూత్ మహా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వర్చువల్‌లో ప్రసంగించారు. సరళ్ యాప్ ప్రారంభించి, ఈ యాప్ పార్టీకి ఏవిధంగా ఉపయోగపడుతుందో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కార్యకర్తలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు ఏవిధంగా కృషి చేయాలో దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయని, బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని, అర్బన్‌లో కాషాయజెండా ఎగరడం ఖాయమన్నారు. నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, ప్రవంతిరెడ్డి, శివప్రసాద్, రవి, స్వామి యాదవ్, పంచరెడ్డి ప్రవళిక, చావూస్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ ఆవశ్యకతను వివరించాలి..

డిచ్‌పల్లి: రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఆవశ్యకతను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాలని బీజేపీ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ స్థాయి పోలింగ్ బూత్ కమిటీల మహా సమ్మేళనం నిర్వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వర్చువల్‌గా సమావేశంలో ప్రసంగించారు. జేపీ నడ్డా సరళ్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. సరళ్ యాప్‌లో బీజేపీ మండల అధ్యక్షుడితో కలిపి 22 మంది బూత్ కమిటీ సభ్యులుంటారని తెలిపారు. ఆ గ్రామంలో సమస్యలు, అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలు యాప్‌లో ఉంటాయన్నారు. బూత్ కమిటీ సభ్యులు సంక్రాంతి తర్వాత ఇంటింటికి తిరిగి బీజేపీ సిద్ధాంత విలువలు, డబుల్ ఇంజిన్ సర్కార్ ఆవశ్యకతపై వివరించాలన్నారు. ప్రభారీ సాంబారి ప్రభాకర్, డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, అసెంబ్లీ కన్వీనర్ అనంత పద్మారెడ్డి, వైస్ఎంపీపీ కులాచారి శ్యాంరావు, ప్రొఫెసర్ విద్యాసాగర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, వెంకటరమణ, లోలం గంగాధర్, జగన్‌రెడ్డి, రవి, శ్రీనివాస్‌గౌడ్, రాజన్న, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నిజామాబాద్ రూరల్ బీజేపీ బూత్‌కమిటీ మహా సమ్మేళనంలో పాల్గొన్న పార్టీ నాయకులు.. మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

ఖలీల్‌వాడి: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను తీవ్రం చేద్దామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. నగరంలోని ముదిరాజ్ సంఘం ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఐఎఫ్‌టీయూ ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పీఎం మోదీ ఎన్నికల వాగ్దానాలను విస్మరించి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి, కార్మిక హక్కులను హరించి, కంపెనీ యజమానులకు లబ్ధి చేకూర్చారన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ భూమేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి దాసు, రాష్ట్ర నాయకులు సూర్య శివాజీ, శివకుమార్, హరిత, ఆకుల రాములు పాల్గొన్నారు.

కనీస వేతనాల అమలు చేయాలి



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్

ఖలీల్‌వాడి: కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్‌కు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, కనీస వేతనాల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లీలోని ఎన్ఆర్‌భవన్‌లో శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్, వర్కర్స్‌కు ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి కిషన్, రమేష్, జిల్లా నాయకులు మురళి పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ ఇచ్చిన ఎండీఎం కార్మికులు



సమ్మె నోటీసు అందజేస్తున్న ఎండీఎం నిర్వాహకులు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఎంఈవో రాజగంగారాంకు శనివారం మధ్యాహ్న భోజన (ఎండీఎం) ఏజెన్సీ నిర్వాహకులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన ప్రకారం పెంచిన వేతన జీవోను ఇంతవరకు విడుదల చేయలేదన్నారు. ఎండీఎం నిర్వాహకులకు మూడు నెలల బిల్లులు బకాయి ఉన్నాయన్నారు. ప్రతిరోజు ఒక్కో మండలం చొప్పున మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేస్తూ, జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపతామని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దీక్షలు విరమించేది లేదని పేర్కొన్నారు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, యూనియన్ సభ్యులు బాలరాజు, మనోహర్, సులోచన, ఒడ్డెమ్మ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల కోసం స్థల పరిశీలన



స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు కోసం శనివారం రూరల్ తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో మల్లేష్‌లు పలు స్థలాలను పరిశీలించారు. మండలంలోని ధర్మారం తండా, గుండారం, శాస్త్రీనగర్, శ్రీనగర్ గ్రామాలలో వారు స్థలాలను పరిశీలించారు. గుండారం మినహా మిగతా గ్రామాలలో స్థలాలను ఎంపిక చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

సుభాష్‌నగర్: ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షల్లో వైఫల్యం చెందిన టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పిట్ల నరేష్, రాచకొండ విఘ్నేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, ఏఓ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవకలను సరిచేసి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రశ్నాపత్రంలో తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు అభ్యర్థులందరికీ ఏడు మార్కులు కలపాలన్నారు. ఈవెంట్స్ సెలక్షన్‌లో ఎత్తు కొలిచే డిజిటల్ విధానాన్ని రద్దు చేసి, పాత మాన్యువల్ పద్ధతిలోనే కొనసాగించాలని పేర్కొన్నారు. లాంగ్ జంప్ 3.8 మీటర్ల నుంచి 4 మీటర్లకు పెంచడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, నాయకులు మహేష్, సాయినాథ్, విశాల్, కిరణ్, అభ్యర్థులు సాయి, భీమశంకర్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు ఉత్తమ ఉపాధ్యాయినులకు పురస్కారాలు

సుభాష్‌నగర్: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయినులకు పురస్కారాలు అందజేయనున్నట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయినులు, బీసీ నాయకులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నూతన కార్యవర్గం..

డిచ్‌పల్లి పీఎంపీ అసోసియేషన్..



డిచ్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం మండల పీఎంపీ (ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్) అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు పుల్గం హన్మాండ్లు, ఉపాధ్యక్షుడు రవి వర్మ, సెక్రటరీ గోపి, కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, పల్లె రాజు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. డిచ్‌పల్లి అధ్యక్షుడిగా శ్యామ్ (రాంపూర్), ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ (సుద్దులం), ప్రధాన కార్యదర్శిగా చాంద్‌పాషా(దూస్‌గాం), కోశాధికారిగా కుమార్ (మిట్టాపల్లి), సంయుక్త కార్యదర్శిగా రాజ్ కుమార్ షిండే (డిచ్‌పల్లి), కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీనివాస్ (రాంపూర్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్‌బీవీఆర్ఆర్ పాఠశాలకు చెందిన రిత్విక్ జాతీయస్థాయి త్రోబాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆర్‌బీవీఆర్ఆర్ సొసైటీ అధ్యక్షుడు అమృతారెడ్డి, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ నరేంధర్‌రెడ్డి, కరస్పాండెంట్ రజినీరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వీణారెడ్డి, ఉపాధ్యాయులు శనివారం రిత్విక్‌ను అభినందించారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం



బూత్ కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేస్తున్న చింత శ్రీనివాస్‌రెడ్డి

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి, ఖిల్లా డిచ్‌పల్లి, ముల్లంగి(ఐ), అమృతాపూర్ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ బూత్‌కమిటీలను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు చింతశ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ చైర్మన్, రూరల్‌ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సూచన మేరకు బూత్ కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, సర్పంచ్ పాశం మదుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ దండుగుల సాయిలు, యూసుఫ్, శక్కరికొండ సాయినాథ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లపై నిఘా పెట్టాలి



సీపీ నాగరాజుకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ కోఆప్షన్ సభ్యులు

ఖలీల్‌వాడి: నగరంలో రౌడీషీటర్ల దాడులు పెరుగుతున్నాయని, పోలీసులు నిఘా పెట్టాలని మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కైసర్, సర్దార్ నరేంధర్‌సింగ్, షేక్‌హుస్సేన్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం వారు నగరంలోని పోలీస్‌కమిషనరేట్ కార్యాలయంలో సీపీ నాగరాజును కలిసి, వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రౌడీషీటర్లు చేస్తున్న గంజాయి, పీడీఎస్ బియ్యం, భూకబ్జాలపై నిఘా పెట్టి, బెదిరించిన వారిపై పీడీ యాక్ట్ పెట్టాలన్నారు. అక్రమ దందా వ్యాపారులపై పీడీ యాక్ట్ చేసి శిక్షించాలన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేయాలన్నారు.

రోడ్డు పనుల పరిశీలన



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మాజీ ఎంపీపీ దీకొండ హరిత శనివారం పరిశీలించారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డిష్ బాలయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	55,900	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,522		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	30
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	25	40	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1-ధమాకా (తెలుగు)-10.50, 01.35, 4.35, 7.25, 10.15
స్క్రీన్-2-అవతార-(తెలుగు)3డీ-12.30,10.20
18 పేజీలు-తెలుగు -4.10
ఒక్కడు -తెలుగు -7.00
స్క్రీన్-3- ఒక్కడు -9.50,1.00,4.10
అవతార-(తెలుగు)-3డీ-7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1-వెడ్(మరాఠీ)- 11.40, 6.50,10.00
- అవతార్(3డీ)తెలుగు-2.50
స్క్రీన్-2-అవతార్(3డీ)-(తెలుగు)-11.00
6.10,10.10 -వెడ్(మరాఠీ విత్ ఇంగ్లీష్)-3.00
స్క్రీన్-3-18పేజీలు-(తెలుగు)-10.40,1.40
7.40 - ధమాకా-(తెలుగు)-4.40,10.40
స్క్రీన్-4- ఒక్కడు-(తెలుగు)-12.20,6.40
10.20 -ప్రత్యర్థి -(తెలుగు) -4.00

దేవి	ధమాకా
నటరాజ్	కింగ్‌డమ్ ఆఫ్ ది డైనోసోర్స్
లలితామహల్	ఒక్కడు
శ్రీదేవి	ఎఫ్ఎం-2 డబుల్‌మస్తీ
విజయ్	అవతార్2(3డీ)-(తెలుగు)

సంక్షిప్తం

తెయూ అర్థశాస్త్ర విభాగాధిపతికి సన్మానం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగాధిపతి సంపత్ ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ అవార్డు సాధించారు. ఈసందర్భంగా తెయూలో శనివారం సంపత్‌ను వీసీ ప్రొఫెసర్ డి.రవీందర్ సన్మానించారు.

మంత్రి కేటీఆర్‌కు పరామర్శ



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర మంత్రి కేటీఆర్ మామ రిటైర్డ్ డీఎఫ్‌వో హరినాథ్‌రావు దశదిన కర్మ శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. దీంతో వారి కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ దాదాన్న గారి విఠల్‌రావు పరామర్శించారు. కేటీఆర్ మేనమామ శ్రీనివాస్‌రావు ఉన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల శనివారం హైదరాబాద్ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



ఇందల్వాయి: మండలంలోని గండితండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం నిజామాబాద్‌కు చెందిన ఎర్రం నవీన్ అనే ఎన్ఆర్ఐ(అమెరికా) క్రీడా దుస్తులతో పాటు ఏడాదికి అవసరమయ్యే అల్పాహారం కోసం రూ. 45వేలను అందించారు. ఎంపీపీ రమేష్‌నాయక్, సర్పంచ్ కుమార్, కార్యదర్శి అశోక్, ఎస్ఎంసీ చైర్మన్ రవి ఉన్నారు.

సిరికొండలో దుప్పట్లు..

సిరికొండ: మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం విద్యార్థులకు దుప్పట్లను జెడ్పీటీసీ మాలావత్ మాన్‌సింగ్ పంపిణీ చేశారు. హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులు సునీత, దేవిసిగ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని డీఈవో కార్యాలయంలో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ వివిధ ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులున్నారు.